# చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన ఉద్యోగ అసోసియేషన్ సభ్యులు



చెన్నారావుపేట, ఆగస్టు 7,(జర్నలిస్ట్ వార్త): ఇటీవల కాలంలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన హేమలత ప్రవీణ్ ల కుమారుడు యతిన్ తేజ్ కి బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధి సోకింది. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. వారి కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పరపల్లి వ్యాపార, ఉద్యోగ అసోసియేషన్ సభ్యులు బుధవారం 47 వేల రూపాయల విరాళం అందించారు. గ్రూప్ అడ్మిన్ పులి దేవేందర్ ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచ్ అందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం యతిన్ తేజ కుటుంబ సభ్యులు చింతకింది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ కుటుంబానికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేసిన దాతలందరికీ, గ్రామంలోని గ్రూప్ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సహాయం చేసిన వారిలో గ్రూప్ సభ్యులు, దాతలు వట్టే రవికిరణ్, తాటికొండ కోటి, పరికీ మధుకర్, పరిపండ్ల యాకంబ్రం, ఊడుగుల సాంబయ్య, అనుమాండ్ల ఉపేందర్, కటుకూరి రాజు, పోస్ట్ సాంబ రెడ్డి, అందె తిరుపతి, సమ్మెట కృష్ణ, రెడ్డి బోయిన కుమారస్వామి, రాజగౌడ్, శ్రీకాంత్, వట్టే గణేష్,యాకూబ్ పాషా, పోగుల అశోక్, గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, ఆగస్టు 7,(జర్నలిస్ట్ వార్త): చెన్నారావుపేట మండల ఆటో యూనియన్ సభ్యులు మృతుని కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. సూర్యాపేట తండాకు చెందిన జాటోత్ రవి (ఆటో డ్రైవర్) మృతి చెందారు. బుధవారం ఆటో యూనియన్ ఆర్థిక సాయంగా 10 వేల రూపాయలు అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో గౌరవ అధ్యక్షులు సిద్ధ ఉపేందర్, ముఖ్య సలహాదారులు నాంపల్లి సంపత్ యూనియన్ అధ్యక్షులు బండారి సత్యం, ఉపాధ్యక్షులు సాదు రాజు, ప్రధాన కార్యదర్శి కొట్టం మోహన్, కోశాధికారి ఉప్పుల రాజు, జాయింట్ సెక్రెటరీ అంద్ర చిన్నయ్య, కమిటీ మెంబర్లు కరెడ్ల శివ, జంగిల్ ప్రశాంత్, సుంకరి చిరంజీవి, వైనాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




చెన్నారావుపేట, ఆగస్టు 7,(జర్నలిస్ట్ వార్త): చెన్నారావుపేట మండలం తిమ్మరాయనిపాహాడ్ సెక్టార్ పరిధిలోని నడిమితండా అంగన్వాడి సెంటర్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని అన్నారు. దానివల్ల పిల్లలకి అంటువ్యాధులు ప్రభావం ప్రబలకుండా నిరోధక శక్తిని పెంచే అవకాశం చాలా ఉన్నాయన్నారు. అందువల్ల తల్లి ప్రసవించిన కొన్ని నిమిషాలలో తల్లిపాలు పిల్లలకి పట్టించడం అలవర్చుకోవాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్లలో వచ్చే పౌష్టికహారం గర్భిణీలకు, పిల్లలకు సరైన సమయంలో తీసుకున్నట్లయితే చాలా మట్టుకు తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత, అరుణకుమారి, పుష్పలత, ఇందిరా, స్వర్ణలత, సుజాత, కవిత, సుగుణ, మేరీ రాజ్యం, అమ్మాజీ ఆయమ్మ అనూష, ఆశా కార్యకర్తలు సాలమ్మ, లలిత, తల్లుల, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛధనం, పచ్చధనం ప్రతి ఒక్కరి బాధ్యత

**- సీఐ చంద్ర మోహన్**




చెన్నారావుపేట, ఆగస్టు 7,(జర్నలిస్ట్ వార్త):
స్వచ్ఛధనం, పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యతని సిఐ చంద్రమోహన్ అన్నారు. చెన్నారావుపేట మండలం అమినాబాద్ మోడల్ స్కూల్లో పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించి, స్కూల్ పిల్లల తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్వచ్ఛధనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎస్సై గూడ అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



చెన్నారావుపేట, ఆగస్టు 7,(జర్నలిస్ట్ వార్త): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని బుధవారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అందించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన మద్రి నవనీత్ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నేడు 2 లక్షల 50 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ బాధిత కుటుంబ సభ్యులకు ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. చెక్ రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చెక్ అందించిన వారిలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి, బొంత శ్రీను, కుండే కుమారస్వామి, మెంతుల రమేష్, చేవ్వ వెంకన్న, జేపాల్ రెడ్డి, చిట్టె రవి, ప్రతాప్ రెడ్డి,యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యులు పరిధికి మించి వైద్యం చేయరాదు

**- మండల, గ్రామీణ ఆర్ఎంపి వైద్యుల సంఘం అధ్యక్షులు ఎండి నయీమ్**



రాయపర్తి, ఆగస్టు 7,(జర్నలిస్ట్ వార్త): ఆర్ఎంపీ వైద్యులు పరిధికి మించిన వైద్యం చేయరాదని ఆర్ఎంపీ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు ఎండి నయీమ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆదర్శ వైద్యుల సంఘం అధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ఎంపి వైద్యులు డాక్టర్లు కాదని, బోర్డు పైన డాక్టర్ పేరు రాసుకోవద్దని, ఇంజక్షన్లు ఇవ్వకూడదని, మందుల ప్రెస్క్రిప్షన్ రాయకూడదని విచ్చలవిడిగా యాంటీబయాటిక్లు, స్టెరాయిడ్లు వినియోగించవద్దని, సెలైన్ పెట్టవద్దని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ కొంతమంది ఆర్ఎంపీలు విచ్చలవిడిగా వైద్యం చేస్తూ, ప్రజల ప్రాణాల మీదికి తెస్తూ, కేసుల ఫాలౌతున్నారని అన్నారు. ఇకనుంచి ఏ వైద్యుడు మందులు రాసి ఇంజక్షన్లు ఇవ్వద్దని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి, గత 30 సంవత్సరాలుగా ఉద్యోగాలు రాక, పెద్దపెద్ద డాక్టర్ల వద్ద వైద్యం నేర్చుకుని, పరిధికి లోబడి వైద్యం నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఆర్.ఎం.పి డాక్టర్ల పైన దయతలచి జీవనోపాదులను ఏర్పాటు చేయాలని లేదా గతంలో ప్రభుత్వాల హయాంలో ఇచ్చినట్టుగా తమకు శిక్షణ ఏర్పాటు చేసి, వైద్యం చేసేందుకు అవకాశం కల్పించాల్సిందిగా ఆయన కోరారు. లేకపోతే తమ జీవితాలు దుర్భరమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం కార్యదర్శి ఎండి అప్సర్ మియా, కోశాధికారి శ్రీనివాస్, శ్యాంసుందర్, యాకయ్య, రవి, యాదగిరి, జగదీష్, సోమేశ్వర్, శ్రీనివాస్, యాకుబు, లక్ష్మీనారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన భద్రాద్రి

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 7,(జర్నలిస్ట్ వార్త):
జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. మంగళవారం రాత్రి నుంచి అతి భారీ వర్షాలు కురవడంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. భద్రాచలంలోని రామాలయం పడమర మెట్ల వద్దకు వర్షపు నీరు చేరింది. ఆ ప్రాంతంలో సుమారు 35 దుకాణాలకు వరద నీరు చేరడంతో సామగ్రి మొత్తం వర్షపు నీటిలో తడిసిపోయింది. పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీ, అయ్యప్ప కాలనీ, కొత్త కాలనీలలోని పలు ఇళ్లు నీటమునిగాయి. రామాలయం ప్రాంతంలోకి భారీగా వరద నీరు చేరి అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్ పూర్తిగా జలమయం అయింది. దీంతో తెల్లవారుజాము నుంచి భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పంచాయతీ కార్యాలయం ప్రాంతంలో నీరు రోడ్ల పైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో పాటు దుమ్ముగూడెం, చర్ల మండాలలోని పలుచోట్ల వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాత్రి నుండి పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

హరినాధ బాబా ఆలయం వద్ద కుంగిన కల్యాణ మండపం

భద్రాచలంలోని హరినాధ బాబా ఆలయం వద్ద కొండపై కల్యాణ మండపం కుంగిపోయింది. మండపం కింద కొండను తవ్వడం వల్ల కుంగిపోయినట్లు సమాచారం. భారీ వర్షాల వల్ల కల్యాణ మండపం కిందకు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 1938లో హరినాధబాబా ఆలయం నిర్మించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై మంత్రి తుమ్మల ఆరా తీశారు. ఆ ప్రాంతానికి వెళ్లి పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. దీంతో హరినాధ బాబా ఆలయం కల్యాణ మండపాన్ని కలెక్టర్, ఇతర అధికారులు పరిశీలించారు. కొండ కింద ఉన్న ఇళ్లు దుకాణాల్లోని ప్రజలను ఖాళీ చేయిస్తున్నారు. మరోవైపు రామాలయం వద్ద అన్నదాన సత్రంలోకి వర్షపు నీరు చేరింది. దీంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తాయి. పడమర మెట్ల వద్ద వర్షపు నీట వల్ల నిలిచి ప్రయాణాలకు అంతరాయం కలిగింది.

# పంచాయితీ ఎన్నికలకు పార్టీల కసరత్తు

హైదరాబాద్, ఆగస్టు 7,(జర్నలిస్ట్ వార్త):
స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు అత్యధిక పంచాయితీలను గెలుచుకునే వ్యూహరచనలో ఆయా పార్టీలు మునిగాయి. సెప్టెంబర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ఎన్నికల వేడి మొదలైంది. వాస్తవంగా పార్లమెంటు ఎన్నికలు ముగియడంతోనే ఈ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అటు శాసనసభ ఎన్నికల్లో, ఇటు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేయడంతో, వేడిలో వేడిగా ఈ ఎన్నికలు నిర్వహించాలనుకుంది. అయితే దశాబ్ధం తర్వాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంత సమయం అవసరమైంది. అలాగే కులగణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలంటూ ప్రజల నుండి వొచ్చిన డిమాండ్ కూడా దానికి తోడైంది. కాగా, కులగణన పక్రియ జాప్యం జరుగనున్న నేపథ్యంలో ప్రస్తుతం కొనసాగుతున్న రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొనడంతో రాజకీయ పార్టీల అలజడి మొదలైంది. గ్రామ పంచాయితీల పాలన ఫిబ్రవరిలో ముగిసింది. అలాగే జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల కాలం కూడా జూలైతో ముగిసింది.దీంతో ఆరునెలలోపుగా వీటికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని సెప్టెంబర్‌లో ఎన్నికలను జరుపాలని నిశ్చయించినట్లు తెలుస్తున్నది. ఈ ఎన్నికల్లో మూడు రాజకీయ పార్టీల మధ్య తీవ్ర పోటీ ఎదురయ్యే అవకాశాలున్నాయి. దశాబ్ధ కాలం తర్వాత అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ పంచాయితీలన్నిటిలో తమదే ఆధిపత్యం ఉండాలన్న లక్ష్యంగా నాయకులను సమాయత్తం చేస్తున్నది. ఇప్పటికే జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి, గత ఎన్నికల సందర్భంగా



తామిచ్చిన హామీలపై కసరత్తు ప్రారంభించింది. దీనికితోడు ఆరు గ్యారంటీల అమలుపైన విస్తృత ప్రచారాన్ని ప్రారంభించింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నదని అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రైతు రుణమాఫీ అందరికి కాకుండా కొందరికే అందుతున్నాయని ఆ పార్టీలు విమర్శిస్తున్నాయి. దీనిపైన తమ పార్టీ రైతుల కోసం హెల్ప్‌లైన్ పెడితే రోజు వేల సంఖ్యలో రైతుల నుండి ఫోన్‌కాల్స్ వొస్తున్నాయని స్వయంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.తమ హెల్ప్‌లైన్‌కు వొస్తున్న ఫోన్‌కాల్స్ సంఖ్య పెరగటంతో ముందుగా వాటిని రిసీవ్ చేసుకునేందుకు ఒకరిని ఏర్పాటు చేయగా, ఇప్పుడు ఆరుగురిని ఏర్పాటు చేయాల్సి వొచ్చిందంటే రుణమాఫీ అందని రైతుల సంఖ్య ఏ మేరకు పెరిగిపోతున్నదన్నది అర్థం చేసుకోవచ్చంటున్న కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నిలుపుకోలేక పోతున్నదంటూ విమర్శిస్తున్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో పంచాయితీలను గెలుచుకోవాలన్న దృఢ సంకల్పంతో ఆ పార్టీ ఉంది. అందుకే తాజాగా ఆపార్టీ పదాధికారుల సమావేశం నిర్వహించి, పంచాయితీ ఎన్నికలద్వారా గ్రామీణ ప్రాంతంలో పట్టు సాధించేందుకు ప్రణాళికలను సిద్ధంచేసుకుంటున్నది. వాస్తవంగా బిజెపికి మొదటినుండీ గ్రామీణ ప్రాంతంలో పట్టు తక్కువే.

అయితే 2028లో నైనా గోలకొండ కోటపైన కాషాయ జండా ఎగురవేయాలంటే గ్రామీణ ప్రజల మన్ననలను పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే గ్రామాల్లో పట్టు సాధించడం ద్వారానే రాష్ట్రంలో అధికారంలోకి రావచ్చన్న లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతుంది. ఇప్పటికే కేంద్రం నుండి పలువురు నాయకులు రాష్ట్రానికి వొచ్చి, స్థానిక నాయకులకు తగిన సూచనలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఆగస్ట్ 15ను పురస్కరించుకుని 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఆ పార్టీ తీసుకుంది. ఆగస్టు 8, 9 తేదీల్లో అన్ని గ్రామాల్లో ప్రతీ ఇంటిపైన జాతీయ జండాను ఎగురవేసే కార్యక్రమాన్ని ఆపార్టీ చేపట్టబోతున్నది. అలాగే 10, 11 తేదీల్లో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల వద్ద నివాళులర్పించడం, ఆ తర్వాత 12, 13 తేదీల్లో జిల్లా కేంద్రాలు, అసెంబ్లీ కేంద్రాలు, మండలాలు, మున్సిపాలిటీ స్థాయిలో యువమోర్చ అధ్వర్యంలో తిరంగ యాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. 12వ తేదీన మహిళా మోర్చ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో మహిళలతో బైక్‌ర్యాలీలు నిర్వహిస్తారు.
చివరగా 15 ఆగస్ట్‌న రాష్ట్ర వ్యాప్తంగా మండల, బూత్ స్థాయిల్లో జాతీయ జండాను ఎగురవేయాలంటూ పార్టీ నిర్ణయం తీసుకుంది. దీంతో అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యే అవకాశం లభిస్తుందన్నది ఆ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలా ఉంటే గత ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకున్న బిఆర్ఎస్ ఈ ఎన్నికల నాటికి పలువురిని కొల్పోయింది. కాంగ్రెస్ ఆకర్ష్ నుండి వారిని కాపాడుకోవడం ఆ పార్టీకి కష్టంగా మారింది. అయితే రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీల్లోని ఇతర హామీలను నిర్ణీత సమయంలో పూర్తిచేయలేక పోయిందంటూ కాంగ్రెస్‌పైన విరుచుకుపడుతున్న బిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఏమేరకు పరువునిలుపుకుంటుందో చూడాలి.

